# Telephone conversation between Prime Minister Narendra Modi and His Excellency Joseph R. Biden, President-elect of the United States of America

November 17, 2020

## అమెరికా అధ్యక్షునిగా ఎన్నికైన శ్రీ ఆర్ బిడెన్ తో ఫోన్లో మాట్లాడి శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ.

**నవంబర్ 17, 2020**

అమెరికా అధ్యక్షులుగా ఎన్నికైన హిస్ ఎక్స్ లెన్సీ శ్రీ జోసెఫ్ ఆర్. బిడెన్ తో ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ టెలిఫోన్ ద్వారా మాట్లాడారు.

శ్రీ బిడెన్ కు ప్రధాని శ్రీనరేంద్ర మోదీ తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఎన్నిక అనేది అమెరికాలో నెలకొన్న ప్రజాస్వామ్య సంప్రదాయాల పటిష్ఠత, దృఢత్వానికి నిదర్శనమని ప్రధాని ప్ర శంసించారు.

అమెరికా ఉపాధ్యక్షురాలిగా ఎన్నికైన సెనేటర్ కమలా హ్యారిస్ కు కూడా ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ తన హృద య పూర్వక శుభాకాంక్షలు, అబినందనలు తెలిపారు.

శ్రీ జోసెఫ్ ఆర్. బిడెన్ తో గతంలో తాను జరిపిన సంభాషణల గురించి... ఈ సందర్భంగా ప్రధాని గుర్తు చేశారు. 2014లోను, 2016లోను ప్రధానిగా తాను జరిపిన అమెరికా అధికారిక పర్యటనలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. 2016లో ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ అమెరికా పర్యటన చేసిన సమయంలో ఆయన అమెరికా కాంగ్రెస్ ఉమ్మడి స మావేశంను ఉద్దేశించి ప్రసంగించారు. ఆ సమావేశానికి శ్రీ ఆర్ బిడెన్ అధ్యక్షునిగా వ్యవహరించారు.

ఇండియా అమెరికా సంబంధాలు మరింత బలోపేతం కావడంకోసం కలిసికట్టుగా పని చేయాలని ఇరువురు నేతలు అంగీకరించారు. ఇరు దేశాల మధ్యన పంచుకునే విలువలు, ఉమ్మడి ప్రాధాన్యతల మీద నిర్మితమైన సమగ్రమైన అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఇరు దేశాల ప్రాధాన్యతల గురించి కూడా ఇరువురు నేతలు చర్చించారు. కోవిడ్ 19 మహమ్మారి కట్టడి, వ్యాక్సిన్లను అంద రికీ అందుబాటులోకి తేవడం, వాతావరణ మార్పు సమస్యలను పరిష్కరించడం, ఇండోపసిఫిక్ ప్రాంతంలో స హకారం మొదలైన అంశాల గురించి ఇరువురు నేతలు చర్చించడం జరిగింది.

**న్యూఢిల్లీ**
**నవంబర్ 17, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.